31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8

## వాడవాడల్లో బొడ్డెమ్మ పండుగ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 13 :** జిల్లాలోని గ్రామాల్లో వాడవాడలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా బాలికలు, అమ్మాయిలు, శనివారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది బతుకమ్మ పండుగకు ముందుగా బాలికలు ఆడుకునే పండుగే బొడ్డెమ్మ, తెలంగాణ ప్రాంతంలో కనిపించే ఈ వేడుకలు గ్రామీణ ప్రాంతంలోని గోచరించడం ఒక ప్రత్యేకత బతుకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను కొలుస్తారు భాద్రపద శుద్ధ సప్తమి రోజు నుండి అమావాస్య వరకు 9 రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ వేడుకలను

2లో

### మిలాద్ ఉన్ నబీ సందర్భంగా

## వక్తలతో మహమ్మద్ ప్రవక్త సందేశం

◆సెప్టెంబర్ 25 వరకు 'ప్రవక్త జన్మదిన మాసోత్సవాలు'

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 13 :** జమాతే ఇస్లామీ హింద్(జేఐహెచ్)కరీంనగర్ ఆధ్వర్యంలో 'ప్రవక్త మహ్మద్(స) జన్మదినం', 'మిలాద్ఉన్నబీ'ని పురస్కరించుకొని, ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 25 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు మహ్మద్నయీముద్దీన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి తాజ్, సమద్ నవాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ నయీమొద్దిన్ మాట్లాడారు. ఉత్తమ సమాజం, సామాజిక రుగ్మతలను రూపుమాపడం, ఇహ-పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మహ్మద్(స) బోధనలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) "అందరివాడు" అని, ఆయన కేవలం ఒక వర్గానికి కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా పంపబడ్డారని, ఆయన కరుణ, దయ అందరిపట్ల సమానంగా ఉంటాయని, ఆయన బోధనలు అన్ని వర్గాల ప్రజలకూ వర్తిస్తాయని, ఆయన దయాదృష్టి అంతరిక్షం నుండి భూమి వరకు, ఆదం నుండి ప్రళయం వరకు అందరిపట్ల సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన రహతుల్ ఆలమీన్ అని చెప్పారు. ప్రవక్త కేవలం ముస్లింలకే హితబోధ చేయలేదని,




మానవులందరికీ ఆయన మార్గనిర్దేశం చేశారన్నారు. సమసమాజం ఆయన చేసిన కృషి అందరికీ అనుసరణీ మన్నారు. ప్రవక్త బోధనలను సమాజంలో విస్తరింపజేసేందుకు జమాతే ఇస్లామీ హింద్విశేష కృషి చేస్తున్నదని అన్నారు. ప్రవక్త చరిత్ర, బోధనలు, సమాజం కోసం చేసిన కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు జేఐహెచ్ ఆధ్వర్యంలో క్యాడర్ మీట్, వివిధ పాఠశాలలు, కాలేజీల్లో పోటీలు నిర్వహించడంతో పాటు 'చెడు నిర్మూలన' అనే అంశంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు నిర్ణయించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇసాఖ్ అలీ, కో కన్వీనరగ్ అమ్మర్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంక్షేమానికి కృషి



◆జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 13 :** పెన్షనర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏకగ్రీవం గా ఎన్నికైన జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ సంఘ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛము అందించి పరిచయమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్లు సమాజ మార్గదర్శకులని,వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్,హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్ ,గౌరిశెట్టి విశ్వనాథం, ఎం.డి.యాకూ బ్,తదితరులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి

2లో

## రౌడీషీటర్ బండి శ్రీకాంత్‌పై పీడి యాక్ట్

◆నిందితునికి జైల్లో పీడి ఉత్తర్వులు

◆శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 13 :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండి అలియాస్ తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తునిగా నిర్ధారించి,ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఈ నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నంలు ,దొంగతనాలు, బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ

2లో

### అల్ఫోర్స్ ఇ-టెక్నోలో

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు

◆ హిందీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 13 :** హిందీ భాష ప్రాచీనమైన దేవనగిరి లిపి నుండి ఆవిర్భవించినదని మరియు హిందీలో ఉన్నటువంటి మాధుర్యాన్ని పరిగణించి ఆ భాషను జాతీయ భాషగా ఏర్పాటు చేయడం జరిగిందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు జాతీయ హిందీ దివస్ ను పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ భాష ద్వారా ఎన్నో అవకాశాలు ఉంటాయని తెలుపుతూ హిందీ భాష మాట్లాడడం వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని మరియు హిందీ భాష ద్వారా మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఈ భాష ద్వారా పలు అవకాశాలను పొందగలుగుతామని వారు అభిప్రాయపడ్డారు.హిందీ భాషలో ఉన్న మాధుర్యం చాలా గొప్పనైనదని ప్రతి ఒక్కరూ హిందీ భాషను అలవాటు చేసుకోవాలని మరియు మరియు భావ

2లో

# అల్ఫోర్స్ ఇ-టెక్నోలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** ప్రసార పద్ధతులను పెంపొందించు కోవచ్చని చెప్పారు.పర్షియన్,అరబిక్,సంస్కృతిలోని, అనేక పదాలు హిందీలో ఉన్నాయని అదే విధంగా భారత ఉపఖండంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో హిందీ భాష ఒకటి అని గుర్తు చేశారు. మన భారతదేశంలో ఎక్కువ మంది మాట్లాడే ముఖ్యమైన భాషలలో హిందీ భాష ఒకటి. ఈ కాలంలో హిందీ భాష రావడం చాలా అవసరమని మరియు భాష ద్వారా పలు పోటీ పరీక్షలు సైతం విజయాన్ని నమోదు చేయవచ్చని సూచించారు. హిందీలోని పలు కవితలు, రచనలు ఆలోచింపజేసే విధంగా ఉండడమే కాకుండా ఉల్లాసాన్ని కలిగిస్తాయని వారు చెప్పారు. హిందీలోనే ప్రముఖ కవులు యాష్పాల్,కమలేశ్వర్, సహాయ్ బండారి,నిర్మల్ వర్మ, తులసీదాస్, కబీర్ మరియు తదితరులు.వారు రాసిన పద్యాలు, కవితలు చాలా ఆసక్తిని పెంచుతాయని మరియు హిందీ భాషలో ప్రావీణ్యాన్ని పెంపొందించు కునేందుకు గొప్ప అవకాశం కల్పిస్తాయని వారు గుర్తు చేశారు.హిందీ భాష అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థుల్లో హిందీ భాష పట్ల మక్కువ పెంచుతున్న హిందీ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలపించినటువంటి పలు హిందీ రచనలు మంత్రముగ్ధులు చేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 13 :** నెహ్రూ యువ కేంద్రం, మైభారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శనివారం ధర్మపురి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభమయ్యాయి.క్రీడా పోటీల్లో ధర్మపురి నుండలంలోని వివిధ చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు దాదాపుగా 200 మంది పాల్గొన్నారు, డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఈ భూమేష్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు. పోటీలో భాగంగా కబడ్డీ విభాగంలో నక్క లపేట్ మరియు రామయ్య పల్లె జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి.వాలీబాల్ సెమీస్, ఫైనల్స్ మరియు అథ్లెటిక్స్ ఇతర ఈవెంట్లు ఆదివారం యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.క్రీడా పోటీలకు వాలీబాల్ 16 జట్లు మరియు కబడ్డీ 10 జట్లు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల్ యువజన వాలంటరీ మారం గణేష్ మరియు ప్రోగ్రాం ఆర్గనైజర్ వినోద్,చందు, వెంకటేష్, హరీష్, మల్లికార్జున్, అభి కాహుల్, ఆదిత్య,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 13 :** దళితులకు 18 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను దళిత శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తే దళితులకు న్యాయం జరుగుతుందని, ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందేలా చూడాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికి తెలంగాణలోని దళిత సమాజానికి ఇచ్చిన హామీలు రిజర్వేషన్ల పెంపు, అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు కావడంలేదని ఎమ్మెల్యేకు సన్నీ, రవి వివరించారు. ఎమ్మెల్యే సత్యనారాయణ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుపోయి చేవెళ్ళ డిక్లరేషన్ అమలు అయ్యేట్లు చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## సంపత్ రెడ్డి ఔదార్యం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 13 :** తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దావు సంపత్ రెడ్డి ఔదార్యం చాటుకున్నాడు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విద్యను మధ్యలో నిలిపివేసిన వారికి ప్రభుత్వం ఓపెన్ టెన్త్, ఇంటర్ చేయడానికి మహిళా సంఘాల ద్వారా అవకాశం కల్పిస్తుండగా..రామకృష్ణ కాలనీ గ్రామంలో పలువురు అభ్యర్థులకు పరీక్ష ఫీజు కట్టడానికి ఇబ్బందిగా ఉండడంతో ఆయన ముందుకు వచ్చి రూ.పదివేల ఆర్థిక సాయం అందజేసారు. శనివారం గ్రామంలో మహిళా సంఘం ప్రతినిధులు ఆవుల రాధ, వేల్పుల పద్మ, పుష్ప, జగదీశ్వరి లకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డిని పలువురు గ్రామస్తులు అభినందించారు.

## సి అండ్ & ఎండి స్ట్రక్చర్ మీటింగ్ బహిష్కరించిన ఏఐటీయూసీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 13 :** శనివారం సాయంత్రం 6 గంటలకు సెంటినరీ కాలనీలోని కేఎల్ మహేంద్ర భవనంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వి రావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది.గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో శుక్రవారం జరగాల్సిన సిఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన పలు విషయాలును కార్మికులకు వివరించారు.గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ పా మరియు ఒకసారి సంస్థ సి & ఎం డి తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు.మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు.ఇన్కమ్ టాక్స్ పేర్క్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్ రిటర్న్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్ మీద రిటర్న్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్‌లు ఇవ్వలేదన్నారు .డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా వాటి మీద కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ కార్యదర్శి ఎం ఆర్ సి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి కిరణ్ , సహాయ బ్రాంచ్ కార్యదర్శి డిటి రావు, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ మల్లేష్, రంజిత్ ఫిట్స్ సెక్రటరీ సి.ఎస్.పి గంధం శీను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎన్ రమేష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీ శ్రీనివాస రెడ్డి కేత శీను ఓసిపి టు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్,ఎం సురేష్,మైన్స్ కమిటీ మెంబర్స్ శివ సురేందర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ పరిపూర్ణ టి ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ బండి శ్రీకాంత్‌పై పీడి యాక్ట్

**మొదటి పేజీ తరువాయి...**మాట్లాడుతూ సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు.

## పెన్షనర్ల సంక్షేమానికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**సయ్యద్ యూసుఫ్,సంయుక్త కార్యదర్శులు దిండిగాలవిఠల్,కట్ట గంగాధర్,ఎం.డి.ఇక్బాల్,జాఫర్,యాకూబ్ హుస్సేన్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల్లో బొడ్డెమ్మ పండుగ



**మొదటి పేజీ తరువాయి...** జరుపుకుంటారు ఈ సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీ నుండి శనివారం రోజున ప్రారంభమై 21వ తేదీ ఆదివారం వరకు ఈ వేడుకలు జరగనున్నాయి చెక్క పీట పైన పుట్టమన్ను అలాగే చెరువులో తీసుకువచ్చిన మట్టితో ఐదు సోపానాల వరకు వలయకారముగా పేర్చి, ఇంటి ముందుఎర్ర మన్ను తోఅలికి బియ్యపు పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంకరించి ఆపైన గౌరమ్మను పెట్టి పువ్వులు ఉంచి పూజ చేస్తారు సాయంత్రం వేళలో ఇంటిముందు లేక దేవాలయాల్లో పెల్లి కాని అమ్మాయిలు బాలికలు ఈ బొడ్డెమ్మను ఆటపాటలతో ఆడుకుంటారు బతుకమ్మ పాటల వల్లే ఉన్న బొడ్డెమ్మ పేరును జోడిస్తూ వలయాకారముగా తిరుగుతూ లయబద్ధంగా పాడుతూ ఆనందో ఉత్సవాలతో గడుపుతారు బొడ్డెమ్మ బొడ్డెమ్మ,,, కోల్ బిడ్డలఎందరేకోల్ ఎందరే,,,,,కోల్, అంటూ పాడుతారు 9 రోజులు బొడ్డెమ్మ ఆటలను ఆడి యధావిధిగా చెరువులో నిమజ్జనం చేస్తారు, ఆ తర్వాత బతుకమ్మను పేర్చుతారు ఈ బతుకమ్మ వేడుకలను పెండ్లి అయినా మహిళలు జోరుగా సంబరంబుగా జరుపుకుంటూ ఉండగా బొడ్డెమ్మ వేడుకలు బాలికలు జరుపుకోవడానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న బాలికలకు చక్కటి వరుడు లభిస్తాడన్నది గ్రామీణ ప్రాగాడ విశ్వాసం.

## రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,సెప్టెంబర్ 13 :** కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో రోడ్డు పనులను మాజీ ఎంపీటీసీ శివ శంకరయ్య శనివారం ప్రారంభించారు.మల్లిఖార్జుననగర్‌లోని ఓ వీధిలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ, 1.50 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య అభ్యున్నతే లక్ష్యంగా కృషి

**-రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత**



**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 13 :** ఆర్యవైశ్యుల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత అన్నారు.శనివారం మల్యాల ఎక్స్ రోడ్డులో ఫంక్షన్ హాల్ లో శ్రీ వాసవి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్ ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యాయ ఉత్సవ్ 2025 పేరిట సుమారు 250 మంది ఆర్యవైశ్య ఉపాధ్యాయులు, అధ్యాపకుల కు సన్మాన మహోత్సవాన్ని నిర్వహిం చారు.ముఖ్య అతిథిగా హాజరైన కాల్వ సుజాత ముందుగా వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి,సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్య కార్పోరేషన్కు రూ.25 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరముందన్నారు. సేవా భావంతో వాసవి ట్రస్ట్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. మునుముందు మరిన్ని సమాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వాసవి ట్రస్ట్ వ్యవస్థాపకుడు పబ్బ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి,మాజీ అధ్యక్షుడు కొత్త సురేశ్,జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్,మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఆర్టీఏ సభ్యుడు కంటాల శ్రీనివాస్, మెట్పల్లి, జగిత్యాల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు, వూటూరి నవీన్,పల్లెర్ల రాజు,నూనె శ్రీనివాస్, దువ్వ రాజు,గుండ శ్రీకాంత్, కాసం రాజశేఖర్, కొత్త సునీల్, నూనె శ్రీనివాస్,గుండా కార్తిక్, చెట్ల పవన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దువ్వ లావణ్య రాజు,అవోపా జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్,వేములవాడ ఆర్యవైశ్య సత్రం చైర్మన్ బుస్స శ్రీనివాస్,ఇతర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జెమిని 3డి మోజుతో ముప్పే...?

**-ఫొటో మార్ఫింగ్ ఫోర్నోగ్రఫీకి చాన్స్**
**-డూప్లికేట్ ఐడెంటిటీ తయారీకి అవకాశం**
**-లోన్లు తీసుకుని మోసాలు చేయొచ్చు**
**-ఫైనాన్షియల్ మోసాలకు ఆస్కారం**
**-హెచ్చరిస్తున్న సైబర్ బ్యూరో అధికారులు**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (13) :** రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా యువత పరుగులు పెడుతుంది. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాలు వాడేవారు వాటిని వినియోగించే నేపథ్యంలో కొంతమేర నష్టాలు పాలు కాక తప్పడం లేదు.తాజాగా ప్రస్తుతం జెమిని 3డీ ప్రింట్ ట్రెండింగ్ హవా కొనసాగుతున్నది. కొద్దిరోజులుగా ఎవరి మొబైల్ ఫోన్ చూసినా, వాట్సప్ స్టేటస్ ఓపెన్ చేసినా 3డీ ఇమేజ్‌లు కనిపిస్తున్నాయి.అయితే ఇమేజ్ కోసం అప్ లోడ్ చేస్తున్న ఫొటోలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధి కారులు హెచ్చరిస్తున్నారు.జెమిని 3డీ ట్రెండ్.. స్టూపిడ్ ట్రెండ్ అంటున్నారు.ఈ విషయంలో మహిళలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ఫొటోలను మార్ఫింగ్ చేసే అవకాశాలు, ఫోర్నోగ్రఫీకి కూడా వినియో గించే విధంగా ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగా ఫొటోలు జెమిని యాప్ లో అప్ లోడ్ అయినట్లు గుర్తించారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ వంటి వాటిలో అప్ లోడ్ చేసిన ప్రైవసీ ఆంక్షలు ఉంటుందని జెమిని యాప్‌లో అలా లేకపోవడం ప్రమాదక రమని చెబుతున్నారు.అంతేకాకుండా ఫైనాన్షియల్ మోసాలు కూడా జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. డిప్లికేట్ ఐడెం టిటీల ద్వారా కార్ లోన్, పర్సనల్ లోన్,మెడికల్ లోన్ తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని హెచ్చరించారు.

**వాట్సప్ డీపీలు మార్చి మోసాలు...**

పెరుగుతున్న టెక్నాలజీ ప్రకారంగా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త రూపంలో రూపాయలు ఆన్లైన్ ద్వారా దొంగిలించు కునేందుకు ఎత్తు గడలు వేస్తున్నారు. ఈమెరకు కొత్త కొత్త యాప్ల ఏఐ టెక్నాలజీ వాడి లక్షల్లో కొల్లగొట్టి జేబులోటి చేస్తున్నారు. బడా బాబులతో పాటు సామాన్యులు సైతం సైబర్ నేరాగల్ల ఉచ్చులో చిక్కుకొని కోట్లు మిట్టాడుతున్నారు.వాట్సాప్ డీపీలు మార్చి కాల్స్,వీడియోలు,పిడిఎఫ్ మెసేజ్లు పంపివాటిని ఓపెన్ చేసే లోపు ఫోన్ హ్యాక్ చేసి డబ్బులు కాజేస్తున్నారు.

**రెండు ఫోన్లు వాడితేనే....**

సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ బ్యూరో అధికారులు సూచిస్తు న్నారు.రెండు ఫోన్లు వినియోగించడం మంచిదని సైబర్ నిపుణులు సలహా ఇస్తున్నారు.ఫోన్ కేవలం ఆన్ లైన్ పేమెంట్స్ మాత్రమే వినియోగించుకునే విధంగా ఉండాలని సూచిస్తున్నారు. మరో ఫోన్ సోషల్ మీడియాకు వాడితే తద్వారా వచ్చే సైబర్ నేరగాళ్ల మెసేజ్లతో ఆర్థిక నష్టం ఉండదని సలహా ఇస్తున్నారు.ఇందులో ఏఐ కేకే ఫైల్ ఇన్ స్టాల్ అయినా పెద్దగా నష్టం జరగదని సూచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల బాధితుల్లో మెసేజ్‌లతో నష్టపోయినవారే ఎక్కువ సంఖ్యలో ఉండటం గమనార్హం.

**చిత్రంలో ఉన్నది ఒక హెచ్చరిక, సైబర్ సెక్యూరిటీ (సైబర్ భద్రత) గురించి....**

మనం ఇంటర్నెట్‌లో షేర్ చేసే సమాచారం మరియు వ్యక్తిగత డేటా ఎలా మనకు తెలియకుండానే ఉపయోగించబడుతుంది అనే దాని గురించి ఇది వివరిస్తుంది. ఎఐ సహాయంతో మీ ఫోటోలు మరియు వీడియోల నుండి మీ డిజిటల్ రూపాన్ని (డిజిటల్ అవతార్) సృష్టించవచ్చు ఈ డిజిటల్ అవతార్‌ను మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులను మోసం చేయడానికి లేదా ఆర్థిక లావాదేవీలు చేయడానికి కూడా ఉపయోగించవచ్చు.దీనినే గుర్తింపు దొంగతనం (ఐడెంటిటీ త్రెఫ్ట్) అంటారు.మోసగాళ్లు ఆ డిజిటల్ రూపాన్ని వాణిజ్య ప్రకటనలకు, అసాంఘిక కార్యకలాపాలకు లేదా ఇతర నేరాలకు ఉపయోగించుకునే అవకాశం ఉంది.

**ముఖ్య విషయాలు...**

మీ ముఖం మాత్రమే కాదు, మీ శరీరం అద్దె: మీ ముఖం మరియు శరీరం యొక్క డిజిటల్ రూపాలు (డిజిటల్ అవతార్స్) తయారు చేసి, వాటిని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తారు.

**వ్యక్తిగత డేటా భద్రత...**

మీ పేరు, ఫోటోలు, చిరునామా, ఆస్తులు, మరియు ఇతర వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కావచ్చు.

**ఎఐ (కృత్రిమ మేధస్సు) ఉపయోగం..**

కృత్రిమ మేధస్సుని ఉపయోగించి మీ డిజిటల్ రూపాలను తయారు చేస్తారు. వీటితో మీకు తెలియకుండానే డ్రగ్స్ అమ్మేవాళ్లు, లేదా అసాంఘిక కార్యకలాపాలు చేసే వాళ్లు కూడా మీ రూపాన్ని వాడుకోవచ్చు.

**హెచ్చరిక....**

ఈ ప్రపంచం మొత్తం మాయలాంటిది. ఇక్కడ డేటాను నమ్మడం చాలా ప్రమాదకరం. మీ వ్యక్తిగత సమాచారం పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవడం మంచిది.?

**ఈ పోస్ట్ సారాంశం ఏమిటంటే...**

ఇంటర్నెట్‌లో మనం చాలా అప్రమత్తంగా ఉండాలి మరియు మన వ్యక్తిగత డేటాను జాగ్రత్తగా చూసుకోవాలి.

**కొత్త యాపు ద్వారా నష్టాల పాలు కావద్దు**

**ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్**

సామాజిక మాధ్యమాల్లో వచ్చే కొత్తయాకులపై ప్రయోగం చేసి ఆర్థిక ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దు. సైబర్ నెరగాల్ల పట్ల అప్రమత్తంగా ఉండి. తమ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకొని వాట్సాప్ ,ఫేస్ బుక్ లలో పిడిఎఫ్ లు ఓపెన్ చేస్తు, తదితర గుర్తింపు లేని నెంబర్లు వస్తే తిసీ నష్టాలపాలు కావద్దు. సైబర్ నేరగాల్ల వలలో పడి ఇప్పటికే చాలామంది నష్టపోతున్నారు.ఇప్పటికే పోలీసు శాఖ ద్వారా ఉన్నత అదికారులు హెచ్చరికలు చేస్తున్నారు.




## కోరుట్ల సిఐ సురేష్ బాబుకి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 13 :** కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ ఉర్దూఘర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లింలు ఘనంగా సన్మానించారు.గణేష్ నవరాత్రులు, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రజలందరూ ఆనందంగా, సౌభ్రాతృత్వ వాతావరణంలో జరుపుకునేలా సిఐ సురేష్ బాబు ప్రత్యేక కృషి చేశారని మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ పట్టణ ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకోవడంలో ఆయన కీలకపాత్ర పోషిస్తున్నారని అభినందించారు.ఈ సందర్భంగా మైనారిటీ ప్రజలు సిఐ సురేష్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు అనువాద సీరతున్ నబీ ఖురాన్ ను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ వసి ఉర్ రెహమాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యాం, నజీబుద్దీన్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎం.డి. వాజిద్, యూత్ కాంగ్రెస్ నాయకుడు నజీబ్ పాషా ఖురేషి, సీనియర్ నాయకుడు అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 13 :** పట్టణ కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగింది మెట్పల్లి పట్టణ కురుమ సంఘం అధ్యక్షులుగా కోరే రమేష్ ఉపాధ్యక్షులుగా కోట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా కోట సురేష్ సహాయ కార్యదర్శిగా కోరే మధు కోశాధికారి గా కోట కుమార్ కార్యవర్గ సభ్యులుగా సిరా మల్లేశం ముద్దుల చంద్రశేఖర్ కోట ప్రభాత్ గడ్డం మల్లేష్ మెకానిక్ ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించినామని ఎన్నికల అధికారులు కోట దేవయ్య కోట శ్రావణ్ ముద్దుల చంద్రశేఖర్ కోరే నాగేష్ తెలిపారు ఎన్నికైన వారిని సంఘ సభ్యులు శాలువాల పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం అభినందించారు తమను ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కోట నడిపి సాయన్న గడ్డం మల్లేష్ కోట చిన్న నరసింహులు కోరే గంగాధర్ మహేష్ నరేష్ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన జువ్వాడి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి తల్లి గత కొన్ని రోజుల క్రితం మృతిచెందారు. శనివారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సంగరావు మండలం లోని అమ్మకపెట్ గ్రామంలో వెంకట్ రెడ్డి నీ పరామర్శించి వారి తల్లి చిత్రపటానికీ పులు వేసి నివాళులర్పించారు.అయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,మెట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి,సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేందర్, పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకంత్,పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి,లింగపెళ్ళి గంగాధర్, పోనుకంటీ వెంకట్,వెల్పుల శ్రీనివాస్, వాల్గోట్ నరేష్ లు ఉన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు అబద్ధాలు ఆడుతున్నారు

## -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 13 :** పదవి పోతుందనే భయంతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అబద్దాలు ఆడుతున్నారని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శనివారం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి కేటిఆర్ ఎమ్మెల్యేల చోరీ అంటూ ఎక్స్ పెట్టిన పోస్టుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆకాంక్షలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని, అభివృద్ధి ముసుగులో ఫిరాయింపులకు దారి తెరిచారన్నారు.అనర్హత నీడలో అబద్ధాలతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాలం గడుపుతున్నారని, సదవి గండం రాగానే బిఆర్ఎస్ లోనే ఉన్నామని బుకాయిస్తున్నారన్నారు. పార్టీ మారి ప్రజలకు చేసిన సంక్షేమమే ఏంటో, తెచ్చిన నిధులు ఎన్నో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తన నైతికత చిత్తశుద్ధిన కాపాడుకోవాలని, రాజ్యాంగం, దేశ అత్యున్నత న్యాయస్థానంపై పూర్తిగా విశ్వాసం ఉందని, న్యాయమే గెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆనందారావు, తుమ్మ గంగాధర్, మల్లేష్, దేవేందర్ నాయక్, సత్యంరావు, వెంకటేశ్వరరావు, గంగాధర్, ప్రసాద్, ప్రవీణ్ గౌడ్, రాజన్న, గంగారాం, లక్ష్మణ్ రావు, ప్రణయ్, హరీష్, అనురాధ, సన్నిత్ రావు, శ్రీనివాస్, జునెద్, వేణు మాధవ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యంత విస్తృతంగా మాట్లాడే భాష "హిందీ"




**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 13 :** భారత దేశంలో అత్యంత విస్తృతంగా మాట్లాడే భాష హిందీ భాష అని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, డైరెక్టర్ తిరుపతి రావు అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు పద్య పఠనం, నాటకాలు,పాటలు, హిందీలో ప్రసంగాలు, నృత్యాలు,ప్రాజెక్టు వర్క్లో కార్యక్రమాలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవనాగరి లిపిలో హిందీని అధికారిక భాషగా 1949లో గుర్తించిన జ్ఞాపకార్థం భారతదేశంలో హిందీ దివస్ను ప్రతి సంవత్సరం 14సెప్టెంబర్ జరుపుకుంటున్నామన్నారు.హిందీ భాష భారతదేశం యొక్క ఆత్మ అని,దేశ అభివృద్ధి జాతీయ భాష ద్వారానే సాధ్యం అన్నారు. హిందీ భాషాను 150 దేశాల్లో బోధిస్తున్ననరని జాతీయ భాషతో పాటు అంతర్జాతీయ భాషాగా గుర్తింపు పొందిందన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాలను ఒకచోట చేర్చడంలో హిందీ భాష ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థు ల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ సేవ పక్ష కార్యశాల



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 13 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు,జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సూచన మేరకు ధర్మపురి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో వేరు వేరుగా సేవా-పక్షం కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ రానున్న సెప్టెంబర్ 17 నరేంద్రమోడీ జన్మ దినాన్ని,విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవం, అలాగే అక్టోబర్ 2 మహాత్మ గాంధీ జయంతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతి లను పురస్కరించుకొని ధర్మపురి పట్టణంలో, మండలం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,సేవపక్షం పట్టణ ప్రబారి పిల్లి శ్రీనివాస్ , సేవ పక్షం పట్టణ కన్వీనర్-కో కన్వీనర్లు తిరుమందాస్ సత్యనారాయణ, దివిటి శ్రీధర్, సీనియర్ నాయకులు స్తంభంకాడి శ్యామ్, ఒగెటి అంజన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి సంగి మాధవ్, ఉపాధ్యక్షులు ఆప్పం మల్లేష్, సుంకు మధుసూదన్, వెలగందుల ప్రణీత్, బాకీ అనిల్,కార్యదర్శి ఠాగూర్ రాకేష్, కోశాధికారి సంగి రాజేష్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, అప్పం శ్రీనివాస్,శ్యామ్ రావ్ నాగులు,సోమ్సెట్టి శివసాయి,పాత నాగరాజ్,కలకోటా రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 13 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.3లక్షల 90వేల విలువ గల చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ లబ్దిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# దేవినవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 13 :** ధర్మపురి పట్టణంలోని నూతన టిటిడిలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల కరపత్రాలను శనివారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నవ దుర్గ సేవా సమితి సభ్యులు అప్పం మల్లేష్, మ్యానపవన్ కుమార్, అనీల్ కుమార్, ఎనగందుల నాగభూషణం, స్తంభం కాడి మహేష్, కస్తూరి శరత్, నూమిడిపల్లి సత్యం,ఇట్టరవిపాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట గ్రామానికి చెందిన గంద్ర రంగారావు ఇటీవల మృతి చెందగా శనివారం రోజున నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై కుటుంబ సభ్యులనుపరామర్శిం చారు మృతుని చిత్రపటం వద్ద నివాళు లర్పించిప్రగాఢసంతాపం తెలిపారు.ఈయనతోపాటు నాయకులు పొనుగోటి శ్రీనివా సరావు, మద్దుల గోపాల్ రెడ్డి,రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజరాంపల్లి గ్రామానికి చెందిన మ్యాకల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలి



**చురకలు విలేకరి,రాయికల్, సెప్టెంబర్ 13 :** సెప్టెంబర్ 17 మోడీ జన్మదిన,విశ్వకర్మ జయంతి, అక్టోబర్ 2 సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ఆకుల మహేష్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో సేవా-పక్షం కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మీడియా ప్రతినిధి భూమి రమణ,ప్రధాన కార్యదర్శులు బండారి సాయిరాజ్ గౌడ్,కూనారపు భూమేష్,బన్న సంజీవ్,ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్,తోపారపు ఆశన్న,ఎల్లా గౌడ్,రవీందర్,ఎస్టి మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్,నాయకులు నారాయణరెడ్డి అశోక్.జి,ఆసరి మల్లేష్,సామల్ల సతీష్, బొడుగం శ్రీకాంత్,పటేల్ రాము,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మత్తడి నీటిలో పడి యువకుడు మృతి




**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 13 :** ధర్మపురి పట్టణంలో ముదిరాజ్ వాడకు చెందిన వీరవేణి రాజకుమార్ అనే యువకుడు చెరువు మత్తడి నీటిలో పడి మృతి చెందాడు.రాజ్ కుమార్ కమలాపూర్లోని ఫిల్టర్ బెల్ట్ లో గత ఆరు నెలలుగా కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. గురువారం రోజున రాత్రి 11 గంటలకు ఎప్పటి లాగే ఇంట్లో నుంచి రాజకుమార్ బండి పై పనికి వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవటంతో తల్లి అయిన వీరవేని అమృత తన కొడుకు కనిపించడం లేదని అన్ని ప్రదేశాలలో వెతికిన కనిపించలేదని శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ ఉదయ్కుమార్ దర్యాప్తు చేసారు. పోలీసుల,బంధువుల కథనం ప్రకారం రాజకుమార్ ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి కమలాపూర్ చివరిలోని ఫిల్టర్ బెడ్ దగ్గరికి చేరుకునే క్రమంలో కమలాపూర్ శివారులోని చెరువు మత్తడి దాటుతున్న క్రమంలో నీటి ఉద్రిక్తతో ప్రమాదవ శాత్తు పడి మృతిచెందాడు.సంఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

# ఉప్పెనను ఎదుర్కొని...ధైర్యంగా నిలిచిన హుజురాబాద్

**-రికార్డు స్థాయి వర్షంలోనూ హుజురాబాద్ సేఫ్**
**-వేగంగా స్పందించి వరదను అరికట్టిన అధికార యంత్రాంగం**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ సెప్టెంబర్ 13 :** హుజురాబాద్ పట్టణం అతిపెద్ద ఉప్పెన నుండి ధైర్యంగా నిలిచి సురక్షిత ప్రాంతంగా మరోసారి నిరూపించుకుంది. ఒకేసారి కుండపోతలా.. ఆకాశం బద్దలైందా? అనే విధంగా గురువారం రాత్రి వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఆరోజు రాత్రి, శుక్రవారం ఉదయం ఏ గల్లీలో, ఏ వీధిలో చూసినా వరద ప్రవాహమే.. ఒకేసారి 20 సెంటీమీటర్ల పైగా వర్షం కురవడం గత 25 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి అని సీనియర్ సిటిజెన్స్ సైతం తమ అనుభవాన్ని చెప్తున్నారు. ఆ సమయంలో ఏం జరుగుతుందో తెలియలేదని, ఒక్కసారిగా "క్లౌడ్ బరస్ట్" సంభవించిందని పలువురు తెలిపారు. వర్షం తీవ్రత మాములు వర్షానికి ఓ 20 రెట్లు ఎక్కువగా ఉందని, ఎదురుగా ఏముందో చెప్పలేకుండా వర్షం పడిందని పలువురు తమ అనుభవాన్ని పంచుకున్నారు. మరోరెండు గంటలు అలాగే వర్షం పడితే.. దారుణంగా ఉండేదని వారంటున్నారు.భారీ వర్షానికి ప్రవాహం మోడల్ చెరువు,గుండ్ల చెరువు,గంగోని కుంట,చిలకవాగు లోకి ప్రవాహం ఏరులై పారింది.బోర్నపల్లి రోడ్డు,అన్నపూర్ణ థియేటర్ నుండి వరద మామిండ్లవాడకు ఉధృతంగా చేరింది. అలాగే బస్టాండు వైపు నుండి జమ్మికుంట రోడ్డు వైపు ప్రవాహం వెళ్ళింది.ఇందిరమార్గం నుండి చిలక వాగుకు ప్రవాహం పోటెత్తింది.విద్యా నగర్ గాంధీనగర్‌ల నుండి బుడిగె జంగాల కాలనీవైపు ప్రవాహం వెళ్ళింది. ఎక్కడచూసినా వరదనీరు.. డ్రైనేజీలు కూడా కాలువల్లా ప్రవహించాయి. బుడిగె జంగాల కాలనీ, కాకతీయ కాలనీ,మామిండ్లవాడ అతలాకుతలం అయ్యాయి.ఇళ్లల్లోకి నీరు చేరింది. ఇళ్లలో వస్తువులు,ఆహార పదార్థాలు తడిచాయి.కాగా బాధిత మహిళలు, పిల్లలను పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌కు తరలించారు.

**స్పందించిన మున్సిపల్ అధికారులు సిబ్బంది**

రికార్డు స్థాయి అతి భారీవర్షం కురిసిన నేపథ్యంలో మున్సిపల్ అధి కారులు,సిబ్బందిని వేగంగా స్పందించిన తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య వర్షం నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసారు.మున్సిపల్ సిబ్బంది వాడవాడలా వర్షంలో తిరుగుతూనే పరిస్థితిని సమీక్షించారు.బాధితులకు భరోసా ఇచ్చారు.వర్షం నీరు నిలిచిన దగ్గర రాత్రి నుండే సహాయ కార్యక్ర మాలు నిర్వహించారు.రోడ్లపై, ఇళ్లల్లో నిలిచిన నీటిని పొక్లెన్ సహాయంతో బయటకు పంపించే ప్రయత్నం చేసారు. బాధితుల ఇళ్లలోకి వచ్చిన నీరు తొందరగా వెళ్లిపోయేలా చేసారు. అలాగే కొందరు బాధితులను స్థానిక ప్రయివేటు ఫంక్షన్ హాల్‌కు తరలిం చారు.అలాగే ఎసిపి మాధవి, ఆర్డీవో రమేష్ బాబు,తహసీల్దార్ కనుకయ్య బాధితులను కలిసి సహాయక చర్యలు సమీక్షించారు.అధికార యంత్రాంగం వెంటనే స్పందించి కనీవినీ ఎరుగని రీతిలో పడిన అంతపెద్ద వర్షంలోనూ.. హుజురాబాద్ ఒక సురక్షిత పట్టణమనే సంకేతాలు ఇచ్చారు.అధికారుల సహాయక చర్యలతో బాధితులు ఊపిరి పీల్చు కున్నారు.బాధితులకు ఆర్థిక సహాయం కోసం అధికారులు ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపించారు. యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకుని వరద ముప్పు నుండి హుజురాబాద్‌ను, ప్రజలకు కాపాడినమున్సిపల్ కమిషనర్ సిబ్బంది, అధికార యంత్రాంగాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.

# ప్రభుత్వ పరంగా ఆదుకుంటా...,,అన్ని వేళలా అండగా ఉంటా

**-సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 :** కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన తంగళ్లపల్లి మండలం వేణుగోపాల్ పూర్ మాజీ సర్పంచ్ పీసు మల్లా రెడ్డి కుమారుడు సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి కుటుంబాన్ని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు.మృతుడి భార్యకు ఉద్యోగ ఉపాధి కల్పించడంతో పాటు పిల్లల చదువులకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు టోని, సిరిసిల్ల ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ నర్సింగం గౌడ్,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లింగాల భూపతి, ఏఎంసి డైరెక్టర్లు బాలు, పర్శరాములు, కాంగ్రెస్ నేతలు బైరినేని రాము,పొన్నం లక్ష్మణ్ గౌడ్,జలంధర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రాజు ,గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలి

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 13 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో శనివారం ప్రతాపవాడ శిశు మందిర్‌లో సేవా పక్షం-2025 పట్టణ కార్యశాల జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా మాడ వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలం గాణ విమోచన దినోత్సవంతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆ రోజు నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజుల పాటు సేవ కార్యక్రమాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు.సేవా పక్షం-2025లో భాగంగా సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరాలు,పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క ప్రతి ఒక్కరు నాటాలని కోరారు.స్వచ్ఛ భారత్ కార్య క్రమం నిర్వహించాలనికోరారు.అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఖాది వస్త్రాల ప్రచార కార్యక్రమాలు మహాత్మ గాంధీ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహిస్తామని తెలిపారు. గత పదేళ్లలో మోడీ పాలన దక్షత జనాన్ని ఆకర్షించిందని అన్నారు.రాబోయే కాలంలో తెలంగాణలో ఏ ఎన్నిక వచ్చిన ప్రజలు బిజెపి వైపు చూస్తు న్నారని,స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి




అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ పక్షం-2025 పట్టణ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, మొహమ్మద్ అజార్, తిప్పబత్తిని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రిక, బిజెపి సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, అంకటి వాసు, గంట సంపత్, యంసాని శశిధర్, కొలిపాక వెంకటేష్, పడారి కొమురయ్య, సబ్బని రమేష్, కొడిమ్యాల పవన్ కుమార్, డోరి ఐలయ్య, ముషం వెంకటేశ్వర్లు, దేవేంద్ర, సబ్బని మాధవి, మాటూరి స్వర్ణలత, అయిత సందీప్, క్యాస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖకు సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడి కృతజ్ఞతలు



**కరీంనగర్,సెప్టెంబర్ 13 :** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నగరంలో ఇటీవల నిర్వహించిన మిలాదున్నబి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన పోలీసు కమిషనర్, ఏసీపీ లకు శనివారం సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జామా మస్జిద్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు శాఖ ఇచ్చిన గడువు ప్రకారం, సరైన సమయానికి, పోలీసులు సూచనలు పాటిస్తూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా మిలాదున్నబి జల్సా, నాత్, దరూద్ కి మహిఫీల్, ఖసీదా బుర్దా షరీఫ్ సదస్సులు నిర్వహించి ఆదర్శంగా నిలిచా మన్నారు.ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా సలాహుద్దీన్ మిస్బాహి, అబ్దుల్ కరీం జాహెద్,, యూసుఫోద్దీన్ ఖాద్రి రియాజ్, అబ్బాస్ హుస్సేన్, హాబీబ్ ఖాద్రి, ఆయుబ్ ఖాన్, యూసుఫ్ బేగ్, సోహైల్ రజ్వి తదితరులు పాల్గొన్నారు.

# మీలాద్ ఉన్ నభీ వేడుకల ర్యాలీ, ప్రత్యేక ప్రార్థనలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్ల బొప్పాపూర్ గొల్లపెల్లి గ్రామాలలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలలో భాగంగా శుక్రవారం మీలాద్ ఉన్ నభీ వేడుకలు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.మజీదుల లో మత గురువులు మహమ్మద్ ప్రవక్త దేవుడి ఆజ్ఞ ప్రకారం ప్రపంచ శాంతిని ఆకాంక్షించడం జరిగిందన్నారు,కులం మతం అంటూ మానవులు జీవించరాదని సాటి మనిషికి సహాయ సహకారాలు అందించడమే మానవ ధర్మము అని మహమ్మద్ ప్రవక్త ప్రజలకు సూచించడం జరిగిందన్నారు, మానవాళి జీవన శైలి చెడు మార్గాలను వీడి మంచి మార్గాలలో ఉండాలనే దానిపై మొహమ్మద్ ప్రవక్త రచించిన ప్రవచనాలను వినిపించారు.ఈ ర్యాలీలో జమ మసీద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్, బోప్పాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇర్ఫాన్ చాంద్ పాషా,ఆర్ఎంపి వైద్యులు హైమద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి,లాల్ మొహమ్మద్,లారీ హైమాద్,డీలర్ బాబా తాజుద్దీన్, జర్నలిస్ట్ మసీద్,రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# సహకారసంఘ ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (13) :** జగిత్యాల జిల్లా సహకార శాఖ అధికారిమనోజ్ కుమార్ ఆదేశానుసారంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం లోని యామాపూర్ సహకారసంఘ కి ప్రత్యేక అదికారిగా సహకారశాఖ మెట్ పల్లి అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోరపాక శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.సిబ్బంది అదికారిని సాదరంగా స్వాగతించారు. ఈకార్యక్రమంలో సహకారసంఘ కార్యదర్శి నేమూరి మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్దాం

**-కార్పొరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగరేద్దాం**
**-నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 13 :** ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజాపాలనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యొక్క చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగురవేయాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డివిజన్ల అధ్యక్షులకు,ఇంచార్జిలకు నగర కాంగ్రెస్ నాయకులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అదే విధంగా డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్‌ను ఆనుకొని ఉన్న చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంతో పాటు అందరి పర్యవేక్షణలో కరీంనగర్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని దీంట్లో ఎటువంటి సందేహం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక నాయకులు డివిజన్లలో కథానాయకులై పని చేయాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా చూడాలని ప్రతి ఇంటిని టచ్ చేయాలని నగరంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందని డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు దక్కేలా చూడాలని బతుకమ్మ చీరలు పంపిణీలో భాగస్వామ్యం కావాలని నరేందర్ రెడ్డి సూచించారు.పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అందుకు నేనే ఉదాహరణ అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కార్పొరేటర్ టికెట్లు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని ఆది ఏఒక్కరి చేతిలో ఉండదని నరేందర్ రెడ్డి అన్నారు.అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరమైనా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవలసిందే అని మేము ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి పార్టీ పదవులలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాల్సిందే అని నాకు ఎటువంటి గ్రూపులు లేవని అందరితో కలిసి నా శక్తి మేరకు పని చేస్తానని అన్నారు.మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారికి అక్కడక్కడ పోటీ చేసే అవకాశం రాకపోయినా వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వేరే రకంగా పార్టీ అయినా అవకాశం కల్పిస్తుందని నేను నలభై ఏళ్లుగా గమనిస్తున్నానని అన్నారు.ఈ సమావేశంలో పలువురు డివిజన్ల భాధ్యులు మాట్లాడుతూ కొంతమంది అధికారులు కనీస సమాచారం ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్లు చెప్పినట్టే వింటున్నారని నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమావేశంలో సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,లాయక్,జీడి రమేష్,చర్ల పద్మ,ఖమ్రోద్దీన్,ఎలగందుల మల్లేశం,కుర్ర పోచయ్య,అబ్దుల్ రహమాన్ అన్ని డివిజన్ల అధ్యక్షులు, ఇంచార్జులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యశాల



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 :** ఎల్లారెడ్డిపేట మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సేవాపక్షం మండల కార్యశాల మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రేపాక రామచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం, ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సెప్టెంబర్ 18న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపే దిశగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముద్దుల బుగ్గారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బంధారపు లక్ష్మారెడ్డి, జిల్లా ఐటీ సెల్ ప్రకాష్, సేవ పక్షం కన్వీనర్ కృష్ణ హరి, కో కన్వీనర్ గంట బాలకృష్ణ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్ ,నంది నరేష్, ఉపాధ్యక్షులు సాగా లక్ష్మణ్, మల్లారం మహేష్, సీనియర్ నాయకులు రావుల గాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పిట్ల శ్రీశైలం, కిరణ్ నాయక్, మానుక కుమార్, రవీందర్, రంజిత్ ,శ్రీకాంత్ రెడ్డి, బుర్కా వేణు, పరశురాం రెడ్డి, గణేష్ నాయక్, దండు నవీన్, అబ్దుల్, నరసయ్య, మహేందర్, రాకేష్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వరదలకు కారణం భూకబ్జాలే...

**-ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 13 :** హుజురాబాద్ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇళ్లలోకి మీరు చేరి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని దీనికి భూకబ్జాలతో పాటు అధికారుల నిర్లక్ష్యమే కారణమని బి ఆర్ ఎస్ నేత, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమయ ముదిరాజ్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ లో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా హైడ్రా వంటి సంస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుంటలు, చెరువులు, కాలువలను కబ్జా చేశారని ఆరోపించారు. చెరువులు కుంటలు, కాలువల భూములు కబ్జా అయినప్పటికీ నీటిపారుదల, మునిసిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. సంబంధిత ఆక్రమణలు చేసిన వారికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు పొందారా? లేదా? అన్నది విచారణ చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ పట్టణంలోనూ డ్రైనేజీలను ఆక్రమించి నిర్మాణాలు చేశారని అందుకే వర్షపు నీరు బయటకు వెళ్లడం లేదని తద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇళ్లల్లోకి నీరు చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ లో జరిగిన భూకబ్జాలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. హుజరాబాద్ లో కబ్జాలపై తమ గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు చెరువులు కుంటలు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నవి ఎంత విస్తీర్ణంలో..? కబ్జా కి గురైనవి ఎంత విస్తీర్ణం? అన్నది సర్వే చేసి తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల విచారణ చేయని పక్షంలో ప్రజాసంఘాలు, ఆయా రాజకీయ పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ వేదికను ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ హెచ్చరించారు.

## సిఐటియు హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా పిల్లి రవి యాదవ్



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 13 :** ముకుంద లాల్ మిశ్రా భవన్ సిఐటియు జిల్లా కార్యాలయం కరీంనగర్లో శనివారం జిల్లా ఆల్ మండల్ హమాలి యూనియన్ సిఐటియు 12వ జిల్లా మహాసభల కు ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరోసారి జిల్లా అధ్యక్షులుగా పిల్లి రవి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా యు శ్రీనివాస్. కమిటీ సభ్యులుగా వీణవంక మండలం నుండి గుంపుల సంపత్. తడివప్పుల రాజయ్య,బల్ల రవి, లక్ష్మణ,సదయ్య ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమాలి శ్రమ నుండి కోట్లాది రూపాయలు లాభాలు పడుతున్న అమాలి కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా చేస్తునయి హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలని పిఎఫ్ ఇ ఎస్ఐ భీమ సౌకర్యం కల్పించాలని చనిపోయిన కార్మికునికి ప్రభుత్వమే 10 లక్షల ఎక్స్రే చెల్లించాలని మండల తాసిల్దార్ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కనుకులగద్దలో.. ఆకట్టుకున్న బొడ్డెమ్మ వేడుకలు

**-విహెచ్‌పి ఆధ్వర్యంలో బొడ్డెమ్మ ఉత్సవాలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 13 :** హుజూరాబాద్ మండలంలోని కనుకులగిద్దలో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం బొడ్డెమ్మ ఉత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మహిళామాత శక్తి గ్రామ అధ్యక్షురాలు లింగాల రజిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బొడ్డెమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఈ పండుగను యువతులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు స్థానిక పుట్ట దగ్గరికి వెళ్లి పుట్ట మన్నుతో బొడ్డెమ్మను తయారు చేశారు. వి హెచ్ పి మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కనుకులగిద్దలో బొడ్డెమ్మ వేడుకలను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటామని,భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మను పూజిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి గ్రామ శాఖ అధ్యక్షురాలు లింగాల రజిత లక్ష్మారెడ్డి,కంకణాల లక్ష్మి,లింగాల నీరజ,జాలి లక్ష్మి, రొంటాల జ్యోతి, లింగాల పద్మ, లింగాల లావణ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 :** ఇసుక రవాణాకు ప్రభుత్వ అధికారుల నుండి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బండలింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరి మనోహర్ ను అరెస్ట్ చేసి ఇసుకను రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే .రాహుల్ రెడ్డి తెలిపారు.అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ , ఓనర్ అయిన గూడూరి మనోహర్ ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ మనోహర్‌కు 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ కు పంపించినట్లు ఎస్ ఐ తెలిపారు.ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే. రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

# మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 13 :** జగిత్యాల పట్టణంలో మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 9వ వార్డులో రూ.1 కోటి 25 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1 కోటి 50 లక్షలతో రామాలయం నుండి కెనాల్ వరకు రోడ్డు పునరుద్ధరణ చేయడం జరుగుతుందని, ధరూర్ క్యాంపులో నూతనంగా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ సెంటర్, ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలోని ప్రతి మైదానంలో వాలీబాల్, బాస్కెట్బాల్ కోర్టులు, ఓ పెనమ్లు, పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఒద్ధి శ్రీలత రామ్మోహన్ రావు, అడువాల లక్ష్మణ్, మాజీ రామాలయ చైర్మెన్ బ్రహ్మాండబెరి నరేష్, ఏఈ శరణ్, గౌరీశెట్టిహరీష్, బాలే శంకర్, సాగర్ రావు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు, పోలీసుల సహకారం వల్లే లోక్ అదాలత్‌లు విజయవంతం

**-సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , సెప్టెంబర్ 13 :** న్యాయవాదులు మరియు పోలిసులు పరస్పరం సహకరించు కోవడం వల్లే లోక్ అదాలత్‌లు విజయవంతం అవుతాయాని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఇట్టి సదస్సుకి ముఖ్య అతిధిగా హాజరు అయినా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు మరియు డివిజన్ పోలీసుల పరస్పర సహకారం వల్ల మెట్ పల్లి కోర్టులో అత్యధిక సంఖ్యలో కేసులు రాజీ అవుతున్నాయని, ఈ సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పిపి చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పిపి ప్రణయ్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈఫీల్ టవర్ చేరువలో తెలుగోళ్ళ బోట్ పార్టీ

**-జగిత్యాల యువకుడి ఈవెంట్**



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 13 :**

తెలుగోళ్లు ఎక్కడున్నా తమకంటూ ఓ ప్రత్యేకతను సంతరించు కొంటారు. అదే కోవలో జగిత్యాల కు చెందిన వంశీ కృష్ణ అనే యువకుడు తన స్నేహితులతో కలిసి ఈ ఎల్ ఈ అనే ఎంటర్టైన్మెంట్ సంస్థ ను స్థాపించి వినూత్న మైన ఈవెంట్స్ ను నిర్వహిస్తూ జగిత్యాల పేరును విశ్వవ్యాప్తి చేస్తున్నారు. గతంలో థేమ్స్ నది పై నిర్మించిన టవర్ బ్రిడ్జి ని పైకి లేపించి జాతీయ జెండాతో తెలుగోళ్లు బోటులో పయనిస్తూ 79 స్వతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.ఇదే తరహాలో పారిస్ లోని ఈఫీల్ టవర్ దగ్గర రాత్రి పూట 4 వందల మంది తెలుగోళ్లు బోట్ పార్టీ నిర్వహించి తెలుగోళ్ళందరిని అందరికి ఒక తాటి పైకి తెచ్చి తెలుగు పాటలతో ఘనంగా ఈవెంట్ నిర్వహించారు. తెలుగు పాట లు, తెలంగాణ ఫోక్ సాంగ్స్ పై డాన్స్ లు చేస్తూ ఈఫీల్ టవర్ అందాలను అందరూ అస్వాధించినట్లు వంశీ కృష్ణ జగిత్యాల మీడియా కు వెల్లడించారు.

# ఈ నెల 15న మండలంలో అమరవీరుల వర్ధంతి వేడుకలు

**-సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి సెప్టెంబర్ 13 :** సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల లో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు.ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్ధన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి,సుందరగిరి,చిగురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పిస్థామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుం దని లక్ష్మారెడ్డి వివరించారు.మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమా లను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

## దంపతుల పునఃకలయిక

**-జగిత్యాల లోక్ ఆదాలతో ప్రేను గెలిచింది**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 13 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ ఆవాలతో వేరు నేరుగా జీవితం గడుపుతున్న ఇద్దరు దంపతులు ఒక్కటయ్యారు. జగిత్యాల జిల్లా రాయికల్ మడంలంలోని ఇబిక్యాల గ్రామానికి చెందిన వెంకటేష్- హారతి, జగిత్యాల పట్టణానికి చెందిన ముస్తాఫా - శికిన్ దంపతులు వరకట్నం, మెయింటెనెన్స్ కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిరత్న పద్మావతి సమక్షంలో జాతీయ లోక్ ఆదాలల్లో ఇరు జంటలు రాజీ చేసుకొని మళ్లీ ఒక్కటయ్యారు. అనంతరం వెంకటేష్-హారతి, ముస్తాఫా శికిన్ దంపతులు ఒకరి ఒకరు.పూలదండులు మార్చుకొని కొత్త జీవితానికి సంకేతం ఇచ్చారు. ఈ సందర్భంగా బడ్జి సి.రత్న పద్మాదతి అభినందించి, కలహాలు ఎంత పెద్దవైనా, రాజీతో పరిష్కారం లభిస్తుందన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి కొప్పుల



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 13 :** జగిత్యాల వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామ వాస్తవ్య లు పెద్దలు క్రీ.శే,గంద్రరంగారావు దశదినకర్మ కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శిం చి ప్రగాఢసానుభూతితెలిపారు. కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 13 :** ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ధర్మపురి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘం లో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా కొరిడే శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇందారపు బండయ్య, ఉపాధ్యక్షులుగా వజీర్, రాపర్తి విజయలక్ష్మి కోశాధికారిగా బొజ్జ శంకర్ గౌరవాధ్యక్షులుగా మ్యాన రాజయ్య, కార్యదర్శులుగా సంగి రాజన్న, గౌసియా బేగం, జిల్లా కౌన్సిలర్లుగా ఎంరామ్ కిషన్, ఐ. రాజ్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా బాధ్యులు సుభాష్ రావు, కంట అంజయ్యలు ఎన్నికలు నిర్వహించారు.

## యూరియా గోదాంను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**చురకలు విలేకరి, గొల్లపల్లి,సెప్టెంబర్ 13 :** గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అనుబంధంగా మండలంలోని మల్లన్న పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదాంను శనివారం గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. మల్లన్నపేట గ్రామంలో ప్యాక్స్ కార్యాలయం ఏర్పాటు చేయడం వలన చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుందని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను కలిసి ఇటీవల వినతి పత్రాన్ని అందజేశారు. మల్లన్న పేట గ్రామానికి ఎరువుల గోదాంను మంజూరు చేయగా, స్థానిక నాయకులతో కలిసి శనివారం భీమా సంతోష్ గోదాంను ప్రారంభించి రైతులకు ఎరువులను అందజేశారు. గోదాం ఏర్పాటు కు కృషి చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్లకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# వివాదాల పరిష్కారానికి "లోక్ అదాలత్" మంచి వేదిక

**-హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్**
**-హుజురాబాద్ కోర్టులో లోక్ అదాలత్‌కు విశేష స్పందన**
**-885 క్రిమినల్ కేసుల పరిష్కారం**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 13 :** సుదీర్ఘకాలంగా కక్షి దారులు ఎదుర్కొంటున్న క్రిమినల్, సివిల్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదిక అని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పి బి కిరణ్‌కుమార్ అన్నారు. హుజురాబాద్ కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా 885 క్రిమినల్ కేసులను, బ్యాంకులకు సంబంధించిన 29 కేసులను,బిఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన పది కేసులను ఇరు వర్గాల అంగీకారం తో సామరస్యంగా పరిష్కరించారు. వివాదం పరిష్కరించిన కేసులు కక్షి దారుల అంగీకారంతో కొట్టివేయబడి నట్లు కోర్టు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పి బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా ఎన్నో ఖర్చులు పెట్టుకొని కోర్టు చుట్టూ తిరగడం భావ్యం కాదని అన్నారు. వివాదాలను తమ పరిధిలోనే సామరస్య పూర్వక ధోరణిలో పరిష్కరించుకునే అవకాశం ఉందని ఇందుకోసమే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇరు వర్గాల అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకోవడం మంచిదని ఆయన సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండదని, అలాగే కోర్టుల మీద భారం తక్కుతుందని, సమయం కూడా వృధా కాదని,శాంతి భద్రతలకు భంగం వాటిల్లదని అన్నారు.భవిష్యత్తులోనూ కక్షిదారులు లోకాదాలత్‌లను విని యోగించుకోవాలని కోరారు.ఈ లోక్ అదాలత్ లో జూనియర్ సివిల్ జడ్జి కుమారి సాయి పద్మ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి వీణ ప్రణతి, ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ టి ఈశ్వరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై అరుణ్ కుమార్, రెండవ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ రామ్ ఉపేందర్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గుర్రం శ్రీనివాస్, లోక్ అదాలత్ మెంబర్ అందే వెంకటేశ్వరరావు, ఏసిపి మాధవి,బ్యాంకు అధికారులు, బిఎస్ఎన్ ఎల్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# జమియతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడిగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఎన్నిక



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 13 :** జమీయతుల్ ఉలేమా ఏ హింద్ మౌలాన మహమూద్ మదని గ్రూప్ కు సంబంధించిన కరీంనగర్ జిల్లా ఎన్నికలు శనివారం నగరంలోని మస్జిదే దస్తగీర్ లో నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామియ ధార్మిక పండితుడు, రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ కరస్పాండెంట్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గా ముఫ్తి యునూస్ ఖాస్మి, కార్యదర్శిగా ముఫ్తి సాధిఖ్ హుస్సేన్, కోశాధికారిగా హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజురాబాద్ అధ్యక్షుడు గా హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, జమ్మికుంట అధ్యక్షుడు గా మౌలానా నజీర్ ఖురేషి లను ఎన్నుకున్నారు. ముఫ్తి ఘియస్ మొహియుద్దీన్ ఎన్నిక పట్ల హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్, ముకరం, తౌహీద్, రాఫె, ఇందుర్తి మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ముఫ్తి ఇంతియాజ్ అసాధి తదితరులు పాల్గొన్నారు.

# కక్షిదారులకు రాజీమార్గమే.. రాజమార్గం



**-పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 13 :**

సుప్రీంకోర్టు ఆదేశాను సారం లోక్ అదాలత్లో కక్షిదారులు రాజీమార్గమని, రాజీ చేసుకోవడం ఇరు వురు గెలుపుకు నాంది పలుకు తుందని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సునిత కుంచాల అన్నారు.కిలో కదా 271కేసులు పరిష్కారమ య్యాయి .శనివారం మంథని పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు.లోక్ అదాలతో కక్షిదారులు ఇరువురు స్నేహపూర్వ వాతావరణము తో కలుసుకొని,కోపాలు,భావోద్వేగా లేకుండా,డబ్బులు,సమయం వృధా కాకుండా వారి సమస్యలను పరిష్క రించుకోవడం ఇరువురికి సంతోష కారణమని,కక్షి దారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే,ఒక ప్రక్క కోర్టుకు, మరొక ప్రక్క సమయం కూడా వృధా కాదని,ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు,సమయం దొరుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్షి దారులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియరు సివిల్ జడ్జి శ్రీమతి వి భవాని,అడిషనల్ జూనియరు సివిల్ జడ్జీ కమారి ఎ.సుదారాణి,ద్వితీయ శ్రేణి న్యాయాది కారిణి శ్రీమతి అనురాధ ,రెవెన్యూ డివిజనల్ అధికారి బి సురేష్,గోదావరిఖని ఎసిపి మడత రమేష్,అసోసియేషన్ అధ్యక్షుడు హరి బాబు,తహసీల్దార్ కుమార స్వామి న్యాయవాదులు,వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రజాహిత కార్యక్రమాల్లో ముందుండాలి

**-ఎస్సై కొట్టే ప్రసాద్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, సెప్టెంబర్ 13 :** యువత ప్రజాహిత కార్యక్రమాల్లో ముందు ఉండాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాం నగర్ చెందిన ఖదీర్ కుమార్తె చిన్నారి వైద్య చికిత్స కోసం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన రూ, 61,వేల రూపాయలు హెల్పింగ్ హాండ్స్ అధ్య క్షుడు నారగోని సతీష్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేశా రు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు హెల్పింగ్ హాండ్స్ తమవంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి అండగా నిలుస్తుం డడం అభినందనీయమన్నారు. ఇలాగే ఇకముందు కూడా మరి ఎంతోమందికి చేయూతనించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. తమ వంతు కూడా ఆర్థిక సేవ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇటువంటి రూపాయలు పేదవారికి ఎంతో అవసరంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారగోని సతీష్, ఏ.ఎస్.ఐ రహీమ్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మల్యాల విజయ్,గీసగోని శ్రీనివాస్ ,మహమ్మద్ జావీద్, సయ్యద్ జాకీర్,పూసాల నరసింహాచారి,మహమ్మద్ అఫ్సర్, మల్యాల నరేష్ గౌడ్,నారగోని ప్రశాంత్ ,మెహ్రాజ్ ఖాన్ అహ్మద్,కీర్తి సాయి, కీర్తి పూర్ణచందర్,ఈరగోణి సాయి, నల్లెల్లి ఈశ్వర్,కాసర్ల సంతోష్,మహమ్మద్ సద్దాం,ఖాదీర్,ఎండి జాకీర్,షఫీ, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయండి

**-రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 13 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సూర్యనగర్ ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా గల పద్మశాలి భవన్ లో 14 సెప్టెంబర్ ఆదివారం నాడు ఉదయం 10గంటల నుండి బిసి మేధావుల సదస్సు నిర్వహిస్తున్నాము అని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. BCలకు రావాల్సిన హిస్సా - ఇజ్జత్ - హుకుమత్ అనగా బిసి లకు వారి జనాభ ప్రాతిపదికన ఆర్థిక వాటా బిసి లకు సమాజంలో ఆత్మ గౌరవం రాజ్యాధికారం అనే ముఖ్యమైన 3అంశాల మీద రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు దిశ నిర్దేశం మన కరీంనగర్ నుండి చేయనున్నారు. ఇట్టి బిసి రాజ్యాధికార సాధన కై నిర్వహిస్తున్న సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనిఅన్ని మండలాల నుండి మేధావులు, విద్య వేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, కవులు, రచయితలు, కళాకారులు, వివిధ బిసి సంఘాల నేతలు నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి ప్రతీ ఒక్క బిసి హాజరు కావలన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 15000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 13 :** రిటైర్డ్ కార్మికుల మినిమం పెన్షన్ రూ 15000 లకు పెంచి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని రిటైర్డ్ కార్మికుల సంఘం నాయకులు కోరారు.శనివారం సెంటినరీ కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు.మెడికల్ కార్డు రూ 25 లక్షలు చేయాలి,వైట్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లకు అవకాశం కల్పించాలని ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15న కలకత్తాలో మహా ధర్నా చేపట్టిన సందర్భంగా సింగరేణిలోని అన్ని కాలనీలలో మరియు పట్టణాల్లో కూడా నిరసన తెలుపడానికి నిర్ణయించడం జరిగింది కావున ప్రతి రిటైర్డ్ కార్మికుడు కూడా నిరసనలో పాల్గొని విజయవంతం చేయగలరు గౌతమ్ శంకరయ్య కోరారు. సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీ.నం. 94-2025. అద్యక్షులు గౌతం శంకరయ్య,ఉపాధ్యక్లు వేగలం మల్లయ్య,చలుకల. జవహర్ కార్యదర్శి పట్నం సత్యనారాయణ,పాముల శేషగిరి,కలిపాక సత్తయ్య,తోట మండయ్య , జగదీశ్,రంగిశెట్టి వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి,పిండి సదానందం, వెంకటేశ్వర్లు,చిట్టవేన రాజేశం, ఐలయ్య,కొండ సమ్మయ్య,మహేందర్,సంజీవరెడ్డి, సలీం,సంపత్,తాటి శంకరయ్య,మోర్ దేవయ్య,తీగల భూమయ్య పాల్గొన్నారు.

# పీడీఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 13 :** వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసే పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉన్నాయని నమ్మ దగిన సమాచారం మేరకు వెళ్లి రైడ్ చేయగా అక్కడ 12 సంచులు సుమారుగా ఐదు క్వింటాలు బియ్యం పట్టుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదుచేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.